# తీవ్రవాది

## ఎం.జి.రహమాన్



పోలీసు స్టేషన్ నిశ్శబ్దంలో భాగం అయి కూర్చుందా సమయంలో. సమయం రాత్రి పదిన్నర దాటింది.

నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ దాదాపు అరిచినట్టే అన్నాడు ఎస్సై ప్రభాకర్.

"ఒరేయ్... నీలాంటి బచ్చా నక్సలైట్లని ఎంతోమందిని చూశాను. నువ్వో లెఖ్ఖా...? చెప్పు నువ్వు ఏ దళానికి చెందిన తీవ్రవాదివి? చెప్పరా లం...?

మాటలకన్నా వేగంగా ఎస్సై బూటుకాలు ఆ యువకుడి పొత్తి కడుపులో తాకింది.

అయినా అతను పెదవి విప్పి మాట్లాడలేదు. నిశ్శబ్దమే సమాధానం అయిందా సమయంలో.

"ఏంది సర్? ఈ బాడఖావ్‌గాడు ఎంత చేసినా మాట్లాడడం లేదు" ప్రక్కనున్న కానిస్టేబుల్ అన్నాడు.

"ఎందుకు మాట్లాడడూ... వీడి మదం అణి గాక మాట్లాడతాడు" ఎంతైనా తీవ్రవాదివి కదా!" 'తీవ్రవాది' అన్న పదం ఒత్తి పలుకుతూ చెప్పాడు ఎస్సై.

క్రితం రోజు అర్ధరాత్రి 'బుగ్గారం' గ్రామ పొలాల్లో ఆ తీవ్రవాది పరుగెడుతుండగా ఎస్సై మరో పదిమంది పోలీసుల సహాయంతో అతన్ని పట్టుకున్నాడు.

అక్కడే 'ఎన్‌కౌంటర్' చేయాలన్న తలంపుని తప్పించి, పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చాడు.

ఆ రోజు బుగ్గారం గ్రామంలో బీభత్సకాండ సృష్టించి కొన్ని కుటుంబాల్ని సర్వనాశనం చేశారు. గ్రామ శివార్లలో వున్న గుడిసెల్ని నిప్పంటించారు. అడ్డం వచ్చినవాళ్ళని చితకబాది పారిపోతుండగా ఒకణ్ణి పట్టుకున్నారు. వాడే వీడు.

ఎంత చేసినా మాట్లాడక పోయేసరికి ఎస్సైకి ఆవేశం హద్దులు దాటసాగింది. అదే ఆవేశంతో మరోసారి ఆ యువకుడి కడుపులో బూటు కాలు తాకించాడు.

ఆ యువకుడు నిర్వికారంగా చూశాడు. మాట్లాడలేదు.

కనురెప్పల కదలికలను సైతం మర్చిపోయి అతను ఎస్సై వైపు చూడసాగాడు. ఆ చూపులు సవాలు చేస్తున్నట్లున్నాయి. ఆ చూపుల్ని తట్టుకోలేక పిడికిలి బిగించి అతని దవడ మీదికి పోనిచ్చాడు. అయినా అతనికేం కాలేదు.

సత్తువంతా కోల్పోయిన చేతితో గడ్డాన్ని నిమురుకున్నాడు. క్షణకాలం నిశ్శబ్దం తర్వాత ఎస్సై సిగరెట్టు వెలిగించి గుండెలనిండా పొగ పీల్చుకుని ఒక్కసారిగా గాల్లోకి వదిలాడు. మళ్ళీ ఆ యువకుడి జుట్టు పట్టుకుని కళ్ళల్లో కళ్ళు పెట్టి ఏదో అనబోతుండగానే టేబులుమీదున్న ఫోన్ రింగయింది.

ఒక్కసారిగా ఆ యువకుడి వైపు చూసి ఫోన్ దగ్గరికి వెళ్ళి రిసీవర్ ఎత్తాడు.

## టెన్షన్‌తో సతమతమవుతున్నారా?

మీరే కాదండీ... ప్రపంచ జనాభాలో సుమారుగా నలభై శాతం మంది ప్రజలు ఇలా టెన్షన్‌తో బాధపడుతున్నారని వైద్య నిపుణులు చెప్తున్నారు. వీరి శాతం రోజురోజుకీ పెరుగుతోందే కానీ తరగడం లేదట! ప్రైవేటైజేషన్, అర్బనైజేషన్, అధిక శ్రమ, పని ఒత్తిడి, అభద్రత, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లాంటి ఎన్నో సమస్యలు మనిషిని మానసిక ఒత్తిడులకి గురి చేస్తున్నాయి. దీనివల్ల మొదట్లో అంత ప్రమాదం లేకున్నా, ఇది చాపకింద నీరులా ఉండి రానురాను అధిక రక్తపోటు, గుండె పోటు లాంటి ప్రాణాంతక వ్యాధుల సంక్రమణానికి దోహదపడుతున్నాయి.



అధికశాతం వ్యక్తుల్లో అరిచేతులు, అరికాళ్ళల్లో చెమటలు పట్టటం, భరించలేని తలనొప్పి రావటం ద్వారా దీన్ని గుర్తించవచ్చు. ఈ వ్యాధికి వైద్యుల సలహా మేరకు యాంటీ డిప్రెసెంట్స్‌ని వాడుకోవటం తప్పనిసరి. ఎన్ని మందులు ఎన్నాళ్ళు వాడినా తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత నివారణ సాధ్యంకాదు, కాబట్టి వారివారి దైనందిన జీవితాలలో పద్ధతులను, అలవాట్లను మార్చుకోవటం ద్వారానే శాశ్వత నివారణ సాధ్యం అవుతుందని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో తెల్సుకుందాం!

* ఏ పనినైనా విజయవంతంగా నిర్వర్తించుకోవటానికి సరిపడినంత సమయాన్ని కేటాయించుకోవాలి.
* అనుభవంలేని పనులలో తలదూర్చి, వాటిని సరిగా నిర్వర్తించలేక టెన్షన్‌కి గురవుతుంటారు. కాబట్టి ఫాల్స్ ప్రిస్టేజ్‌కి పోవద్దు.
* పొరపాట్లు మానవ సహజాలని, అవి పునరావృతం కాకుండా తెలివిగా మసలుకోండి. 'టేకిట్ ఈజీ పాలసీ'ని అలవాటు చేసుకోండి.
* ఏకాగ్రత ద్వారా చేపట్టే పనిని మొదటి పర్యాయంలోనే విజయవంతం చేసుకోండి. దానివల్ల కలిగే తృప్తి, ఆనందం, మీ అలసటని, బాధని మైమరపింపజేస్తాయి.
* అత్యాశలకు పోయి మీరు నెరవేర్చలేని కార్యక్రమాలను తలపెట్టకండి. మీ ఆశలు, ఆశయాలు మీరు సాధించుకో గలిగే పరిధిలోనే ఉండనివ్వండి.
* మొండి పట్టుదల అపజయాన్ని, కష్టాల్ని తెచ్చి పెట్టవచ్చు. ఇతరుల విజయాన్ని జీర్ణించుకో గలిగిననాడు, మీలో మొండి పట్టుదలకు తావుండదు.
* ప్రతి విషయాన్నీ నెగెటివ్‌గా ఆలోచించడం మానేయండి.
* అమీతుమీ తేల్చుకోడాలు, అంతం చూసుకోడాలు వంటి ఆవేశపూరిత ధోరణులు వదిలిపెట్టండి. జీవితాన్ని ఆడుతూ, పాడుతూ ఆనందంగా గడపటం కోసం సమయానుకూలంగా మసలుకోవటం అలవాటు చేసుకోండి.
* అప్పుడే టెన్షన్ అన్నది ఏమిటో తెలియకుండా బ్రతికేయవచ్చు.

- జయంతి కావేరిమణి

"హలో... ప్రభాకర్ స్పీకింగ్..."

"...." అటు నుంచి పై అధికారి గొంతు వినబడగానే ఎటెన్షన్‌లో నిలబడి మాట్లాడడం మొదలెట్టాడు.

"అవును సార్... సారీ సర్... ఒకణ్ణే పట్టుకో గలిగాము. మిగిలినవాళ్ళందరూ తప్పించుకున్నారు. ... చేస్తున్న సర్...లాభం లేద్సార్... ఎంత ప్రయత్నించినా మాట్లాడడం లేద్సార్... అలాగే... రండి!"

ఫోన్ పెట్టేసి గర్వంతో కాలరెగరేస్తూ మళ్ళీ ఒక సిగరెట్ వెలిగించాడు.

కాలం కొవ్వొత్తిలా కరిగిపోసాగింది.

"ఇప్పటికైనా చెప్పరా లం..." అంటూ పిడికిలి బిగించి ఆ యువకుడి దవడ మీదికి పోనిచ్చాడు.

అయినా అతను మాట్లాడలేదు.

అంతలోనే స్టేషన్ ఆవరణలో జీపు ఆగిన శబ్దం వినిపించగానే పైఅధికారిని రిసీవ్ చేసుకోవటానికి ముందుకు నడిచాడు ఎస్సై. డి.ఎస్.పి.కి సెల్యూట్ చేసి ఎస్సై వినయంతో జరిగిందంతా పూసగుచ్చినట్టుగా చెప్పాడు.

డి.ఎస్.పి. అభినందన పూర్వకంగా చూసి లోనికి నడిచాడు.

క్షణాల్లో చేయాల్సింది చెప్పాడు.

పోలీసులు యంత్రాల్లా కదిలారు. ఆ యువకుని రెండు చేతులు వెనక్కి కట్టి, సీలింగ్‌కు వేలాడదీశారు. కింది నుంచి అతడి అరికాళ్ళ భాగంలో లాఠీలతో కొట్టసాగారు. అయినా ఆ యువకుడు అరవకుండా మాట్లాడకుండా ఉండటంతో డి.ఎస్.పి.కి ఆశ్చర్యంతో పాటు ఆవేశం కూడా కదిలి వచ్చింది. డి.ఎస్.పి. ఆ 'తీవ్రవాది'లోని 'తీవ్రత'ని అంచనా వేయసాగాడు.

"ఒరేయ్... నువ్వు నన్ను తక్కువ అంచనా వేసి నోరు మూసుకుని ఉంటే నేను నిన్ను వదిలి పెట్టను. మీ తీవ్రవాద సంస్థల్ని, నిన్ను మట్టి కరిపించ గలను. చెప్పు... నువ్వు ఏ దళానికి చెందిన తీవ్రవాదివి? మీ దళ నాయకుడెవరు?" అంటూ సూటిగా తన వైపే చూస్తున్న ఆ యువకుడి ముఖం మీద ఒక్కసారిగా గుద్దాడు.

అంతటి చలిలో కూడా ఆ యువకుడి కళ్ళల్లోంచి రెండు కన్నీటి బొట్లు వేడిగా నేలరాలాయి.

అప్పటి వరకు మౌనంగా ఉన్న ఆ యువకుడు కళ్ళతోనే డి.ఎస్.పి.ని పెన్ను పేపరు అడిగాడు. అర్థం చేసుకోగలిగిన డి.ఎస్.పి. పెన్ను, పేపరు అందించాడు.

బలంలేని చేతులతోనే బలవంతంగా పెన్నుని పట్టుకుని రాయటం మొదలెట్టాడు.

అతడు రాసే అక్షరాల వెంటే డి.ఎస్.పి. కళ్ళు పరుగెత్తసాగాయి.

"సర్... నేను తీవ్రవాదిని కాను. ఉగ్రవాదిని కాను. డిగ్రీ చదివి ఉద్యోగం లేని నిరుద్యోగిని. నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులెవరో మా ఇంటికి నిప్పంటించి మా వాళ్ళని చంపి నా వెంట పడ్డారు. నేను ప్రాణభయంతో పొలాల్లో పరుగెడుతుంటే మీ పోలీసువాళ్ళు నన్ను పట్టుకుని తీవ్రవాదినంటూ చిత్రవధ చేయసాగారు. నేను మాట్లాడక పోవటానికి కారణం నేను మూగవాడిని..."

పైన తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ తప్ప మరే శబ్దం లేని నిశ్శబ్దం ఆవరించిందక్కడా సమయంలో.

*